నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్

నారాయణపేట

సోమవారం 6 నవంబర్ 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు : 12

MONDAY, NOVEMBER 6, 2023 | PAGES



ఆమనగల్లు సభకు భారీగా హాజరైన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు



- నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ రాక
- నాలుగు చోట్ల ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్న ప్రగతి ప్రదాత
- దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాల నియోజకవర్గాల్లో బహిరంగ సభలు
- విస్తృత ఏర్పాట్లు చేపట్టిన పార్టీశ్రేణులు
- పర్యవేక్షించిన ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- పోటాపోటీగా జనసమీకరణ

# సారొస్తున్నారు..

వివరాలు 8లో..

ప్రజా సేవకుడు, ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ పాలమూరు గడ్డపై కాలు మోపనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సోమవారం మూడు జిల్లాల్లోని నాలుగు నియోజకవర్గాల్లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. దేవరకద్రలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో, గద్వాల నుంచి అయిజకు వెళ్లే రహదారి సమీపంలో, మక్తల్ ఎల్లమ్మకుంట కాటన్‌మిల్ వెనుక ప్రాంతంలో, నారాయణపేటలోని స్టేడియంలో నిర్వహించనున్న సభలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు పోటాపోటీగా జనసమీకరణలో నిమగ్నమయ్యారు. ప్రజలను పెద్ద ఎత్తున తరలించేందుకు సమావేశాలు నిర్వహించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభా వేదికల వద్ద పార్టీ అభ్యర్థుల భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు వెలిశాయి. సభా ప్రాంగణం గులాబీమయంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా గులాబీ బాస్ పర్యటన ఉండటంతో ఉమ్మడి జిల్లాలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఇటీవల సీనియర్ నేతలంతా పార్టీలో చేరడం.. కేసీఆర్ కీలక సభలకు హాజరు కావడం రాజకీయ వేడిని రగిలిస్తోంది.

*- మహబూబ్‌గర్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



మక్తల్‌లో ముస్తాబవుతున్న సభావేదిక



దేవరకద్రలో సిద్ధమవుతున్న హెలీప్యాడ్



నారాయణపేటలో సభావేదికను సిద్ధం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

బీఆర్‌ఎస్ పార్టీ దృష్టంతా అభివృద్ధి, సంక్షేమం వైపే ఉంటుందని ఐటీ, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ విజ్ఞతతో ఆలోచించి ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న వారికి ఓటెయ్యాలని కోరారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. 1956 నుంచి తెలంగాణను చెరబట్టిన ఢిల్లీ దొరల పార్టీ.. కాంగ్రెస్ కాదా అని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల నుంచి నాయకులను అరువు తెచ్చుకొని ప్రచారం చేస్తున్నారన్నారు. హస్తం గుర్తుకు ఓటేస్తే భవిష్యత్ అంతా అంధకారమే అవుతుందన్నారు. డిసెంబర్ 3న ఫలితాలు వస్తాయని, అందులో ప్రజలను కన్న బిడ్డల్లా చూసుకుని పాలన సాగించిన కేసీఆర్ సర్కారు వస్తుందో.. ఢిల్లీ దొరల ప్రభుత్వం వస్తుందో చూద్దామని రాహుల్‌కు సవాల్ విసిరారు.

*- కల్వకుర్తి/ఆమనగల్లు, నవంబర్ 5*

- ఆమనగల్లులో విజయవంతమైన ప్రజా ఆశీర్వాద సభ
- బీఆర్‌ఎస్ దృష్టంతా అభివృద్ధి, సంక్షేమం వైపే..
- దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్
- తెలంగాణను చెరబట్టిన కాంగ్రెస్ పార్టీ
- 'హస్తం'కు ఓటేస్తే అంధకారమే..
- ఐటీ, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



వివరాలు 4లో..

# విజ్ఞతతో ఓటెయ్యండి

- అభివృద్ధిని కాంక్షించే వారిని గుర్తించాలి
- 60ఏండ్లు అధికారమిస్తే చేసింది శూన్యం
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్‌లో విస్తృత ప్రచారం

8

# కుట్రదారులను నమ్మొద్దు



బండ్లగేరి రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్